కథానిక

# "సగం చచ్చిన సల్లులు"

"చంద్ర"

ఆదివారం మధ్యాహ్న సమయం. బడిలేదు గనుక అందరమూ యింటివద్ద నేవున్నాము. అమ్మ పాపని కేకవేసి "అత్తయ్యగారింటికెళ్ళి నిన్న బూరెలు పెట్టి యిచ్చిన గిన్నె పట్టుకర"మ్మని చెప్పి బాబుకి పాలు పడుతోంది.

పాప వెళ్ళనూ వెళ్ళింది. మరునిమిషంలో ఏడుస్తూ రానూ వచ్చింది.

"పాపా! ఎందుకే యేడుస్తావు?" అని అమ్మ అడిగింది. వెక్కి వెక్కి ఏడవడమే గాని పాప నోటివెంట పలుకే రాలేదు. పాపను ఒడిలోకి తీసుకొని కాస్సేపు బుజ్జగించి, "ఏమే పాపా, గిన్నె తేలేదేమే? ఎందుకేడుస్తున్నావు" అని అడిగేటప్పటికి పాప కాస్త ఏడుపు చాలించి "మరే, అత్తయ్యగారి గోపాలుడు నన్ను పడదోసేడు. కాలుమీద నెత్తురు కారుతుందే, మంట పుడుతుందే" అంటూ యేడుపు స్థాయి హెచ్చించింది.

"సరేలే! వాడు మన యింటికి వచ్చినపుడు మెత్తగా తందాంలే" అని అమ్మ పాపను కొంత వరకు సముదాయించి కాలు దెబ్బకు ముందుగా కాస్త ముగ్గంటించి, పాపనాడించమని నాకు చెప్పి, యేదో పనిలో నిమగ్న అయింది.

పాపకు బొమ్మల పుస్తకం ముందువేసి, మెల్లగా అడిగాను, "అత్తయ్యగారి అబ్బాయి ఎందుకు పడదోశాడ"ని. అసలు విషయం తెలుసుకోవాలని నా ఆదుర్దా. ఆ ప్రశ్నకు పాప చెప్పిన సమాధానం తరువాత చెబుతాను. ముందు "అత్తయ్య"గారెవరో చెప్పనిదే అసలు విషయం అర్థంగాదు. మా నాన్నగారూ, అత్తయ్యగారి భర్తా (మామగారంటాం వరసకు) ఒకే ఆఫీసులో గుమస్తా పనిచేస్తూ వున్నారు. ఆయనకు సర్వీసెక్కువ కావడంచేత మానాన్నగారికన్న కొంచెం జీతమెక్కువ వస్తుంది. కాని ఏం లాభం? ఆయనకు సరిగ్గా ఒకటి తక్కువ డజనుమంది పిల్లలు. ఆరుగురాడపిల్లలు, అయిదుగురు మొగపిల్లలు, నెల జీతం ఆ పదకొండు పిల్లల తలనూనె, మొలకు బట్టకే చాలదు. ఇంక ఆ పిల్లల చదువు సంధ్యల కౌస్కారమెక్కడిదో ఆ భగవంతుడనే వాడికే యెరుక! అసలదంతా ఎందుకు? మా నాన్నగారి జీతం మా స్కూలు జీతాలకే సరిపోగా, అప్పుతెచ్చి రోజూ కాపురం నిలబెట్టడమే గగనమై పోతూంది. ప్రతి సంవత్సరం ఉన్న కొంద్ర కౌస్తా అమ్మి అప్పులు తీర్చటం రివాజైపోయింది. అయిదుగురం ఉన్న మా కుటుంబమే యిలా సతమత మవుతూ వుంటే నేడో రేపో బాలింత కాబోయే యిల్లాలితో సహా పదముగ్గురుంటున్న మామయ్యగారి కుటుంబానికి అలవెన్సులన్నీ కలిపినా నూరురూపాయలులేని జీతమేమూలకు సరిపోతుంది?

మామగారి కుటుంబానికీ మా కుటుంబానికీ బహు జోస్తి. వాళ్ళిల్లూ - మా యిల్లూ ఎదురెదురుగా వుంటాయి. అందుకే మా అమ్మ బూరెలు వండుకుంటే లెక్కపెట్టి పదకొండు బూరెలు గిన్నెలోపెట్టి పంపింది. వారి కుటుంబంలో బూరెలు తినగలిగేవారు పదకొండు మందే గాబట్టి. మిగతా ఇద్దరూ పాలుత్రాగేవారు.

అమ్మ అంచనా వేసే పంపింది బూరెలు. తక్కువేమైనా పంపించిందాంటే ఆ సంతానం బూరెల కోసం కొట్టుకోవడమే గాకుండా, అత్తయ్యగారిచేత తలో నాలుగు దెబ్బలూ తినడంలో సందేహంలేదు.

తరువాత పాప చెప్పిన కథకు వద్దాం!

"మరే నేను గిన్నెకోసం వెళ్ళాను. వాళ్ళబ్బాయి, లాములు బయట దర్వాజా దగ్గరున్నారు-"మీ అమ్మ ఎక్కడుంది! మాఅమ్మ బూరెలు తెచ్చిన గిన్నె యిప్పించుకరమ్మంది" అన్నా.

పానికి వెళ్ళినట్లయితే ఆ ఒత్తిడికి శరీరం గగుర్పొడిచినట్లు చటుక్కున రోమాలు నిట్టంగా నిలుచుంటాయి.

ఇంటి పనులు చేసి వ్యయమైపోయేలోపుగా విద్యుత్తు చాలా ట్రాన్స్ ఫార్మర్లలో జొరబడి బహిర్గమించింది. అట్టి ట్రాన్స్ ఫార్మర్లలో అనేక రకాలున్నాయి. ఉత్పత్తిస్థానం నుండి రాగానే తొలిసారిగా వోల్టేజీ మార్చే ట్రాన్స్ ఫార్మరు చిన్న యిల్లంత ఉంటుంది. అది నూనెతో నిండి ఉంటుంది. దొంగదారిని విద్యుత్తు పారిపోకుండా ఆ నూనె వేయికళ్లతో కనిపెట్టుతూ పహరా ఇస్తుంది. అందులో జరిగే వోల్టేజీ మార్పుకు అమితంగా వేడి జనిస్తుంది. అందుచేత, దానిని వేడిగొట్టాలచే చుట్టి చన్నీటి ప్రవాహంతో చల్లార్చవలసిన అవసరముంటుంది. సబ్ స్టేషన్లలో నుండి వేలకొలది వోల్టుల ఒత్తిడిని వందలలోనికి మార్చేవి సుమారుగా వుంటాయి. విద్యుత్ స్తంభాలపై నుండి వోల్టేజీని సుమారు సగానికి తగ్గించేవి చిన్న పెట్టెల వలె కనిపిస్తాయి. 220 వోల్టులను ఆరూ ఎనిమిదీ వోల్టులుగా మార్చే ట్రాన్స్ ఫార్మర్లు మరీ చిన్నవి. అట్టివాటిలో కొన్ని బల్బు ఆకారలలోనూ, కొన్ని చవకగానున్న చిన్న సబ్బు పెట్టెల మాదిరి ఉంటాయి. ఇంటి గంటలను వాయించేవీ, రేడియోలలో అమోఘంగా పని చేసేవీ మరీ చిన్న ట్రాన్స్ఫార్మర్లు; సులభంగా జేబులో ఇమిడిపోతాయి.

ఎందులో వుపయోగపడే ట్రాన్స్ ఫార్మరైనా, దాని పరిమాణమెంతైనా అది పనిచేసే సూత్రం మాత్రమొక్కటే. ఎక్కువ వోల్టేజీని చిల్లర వోల్టేజీలలోనికి మార్చడం, ఆ మార్పుతో రసం పుచ్చుకొనకపోవడమూను. అవి అంత సమగ్రతతో పనిచేయడానికి కారణం వాటి హృదయ దార్ఢ్యం. పలుచని ఉక్కురేకుల దొంతరలు వాటి గుండెకాయ. ఆ ఉక్కులో కొద్దిపాటి సిలికన్ అనే మూలద్రవ్యం కలిసి ఉంటుంది. ఎక్కువ కాకుండా తక్కువ కాకుండా సరిగ్గా కావలసినంత మాత్రమే సిలికనును ఉక్కుతో కలపడం కష్టమైన పని. దానిని విజ్ఞానులు విజయవంతంగా సాధించేరు.

విద్యుత్ సరఫరా విధానాలతో విద్యుత్తును పంపకంచేసే ట్రాన్స్ ఫార్మరు చాల ముఖ్యమయింది. దానినొక అజ్ఞాత వీరునిగా పరిగణింప వచ్చును. రవ్వంతైనా విరామంలేకుండా అహర్నిశలూ అదిసాధించే ఘనకార్యమొకటే. వేలకొలది వోల్టేజీల ఒత్తిడితోనున్న విద్యుత్తుని 110 వోల్టులకో, 20 వోల్టులకో తగ్గించడం, మారకంలేకుండా ఈమార్పు గావించి నేరుగా మన ఇండ్లలో వాడుకకు సరఫరా చేయడం. వెయ్యిరూపాయిల నోటు వలెనున్న వేలాలది వోల్టేజీల విద్యుత్తుని వందలూ పదులూ ఒకట్లూ మొదలైన చిల్లర వోల్టేజీలలోనికి అత్యధిక సామర్థ్యంతో అవిచ్ఛిన్నంగా మారుస్తున్న ట్రాన్స్ఫార్మరే లేకపోతే విద్యుదుత్పత్తి స్థానాలకు చుట్టుప్రక్కలనున్న ప్రదేశాలకు మాత్రమే విద్యుత్ సరఫరా చేయడానికి సాధ్యమయేది. ఏమంటే, తక్కువ వోల్టేజీల విద్యుత్తును వందల కొలది మైళ్లు తీగెలలో పంపించడం ఆర్థికంగా లాభదాయకం గాదు. అట్టి సందర్భంలో నాగరిక జీవనానికి గీటురాయిగానున్న విద్యుత్తు యొక్క ప్రయోజనం చాలా పరిమితమైయుండేది.

---

మురికినీటిని కూడా త్రాగడానికి పనికివచ్చే పరిశుభ్రమైన నీటిగా తయారుచేసే ఒక యంత్రాన్ని కాలిఫోర్నియా శాస్త్ర పరిశోధక సమితి శాస్త్రజ్ఞులు తయారు చేశారు. ఈ యంత్రంతో 20 నిమిషాలలో 100 మంది త్రాగడానికి సరిపోయేటంత మంచి నీటిని తయారు చేయవచ్చు.

ఈ యంత్రం విరామం అవసరం లేకుండా 40 నిమిషాలు పని చేస్తుంది. రెండువందల మందికి సరిపడు నీటిని పరిశుభ్రం చేస్తుంది.